సాక్షి బాపట్ల

బుధవారం । 22 । నవంబర్ । 2023




క్రమశిక్షణతోనే విజయం

ఫిరంగిపురం: క్రమశిక్షణ ద్వారానే విజయాలు సాధించవచ్చని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల హెచ్ఎం సిస్టర్ కె.నిర్మల మేరి అన్నారు. విజేతలను అభినందించారు.



అయ్యప్పకు ప్రత్యేక పూజలు

నాదెండ్ల: చందవరంలోని రేణుకా అంకమ్మ ఆలయంలో అయ్యప్ప మాలాధారులు మంగళవారం అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణ మార్మోగింది.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 1902 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 96క్యూసెక్కులు వదిలారు.

వైద్య నీరజినీ

ప్రశంసలు అందుకుంటున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కృషి

- వైద్య సేవలు భేష్
- అందుబాటులో స్పెషలిస్టు వైద్యుల సేవలు
- ప్రతి నిత్యం శస్త్ర చికిత్సలు
- నవజాత శిశువులకు ఎన్‌బీఎస్‌యూ
- స్మార్ట్ ఐసీయూతో అత్యవసర సేవలు
- రూ. 40వేలు విలువ చేసే టెనెక్ట్‌ప్లేస్ ఇంజెక్షన్లు అందుబాటులో
- పేదలకు బాసటగా చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రి

శారీరక రుగ్మతలతో సతమతమవుతున్న బీదాబిక్కీకి పల్నాడు జిల్లా చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆరోగ్యధైర్యాన్నిస్తోంది. నేనున్నానంటూ బాసటగా నిలుస్తోంది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని కృషి ఫలితంగా సకల వసతులూ సంతరించుకుని వంద పడకలతో దిగ్విజయంగా సేవలు అందిస్తోంది. ఆపన్నహస్తమై నిలిచి భేష్ అనిపించుకుంటోంది. అపర సంజీవనిలా.. ఆపద్బాంధవిలా అండగా నిలుస్తోంది.

చిలకలూరిపేట: మంత్రి విడదల రజిని చొరవతో రూ.18.57 కోట్లతో అత్యాధునిక భవనాలతో రూపుదిద్దుకున్న ఈ ఆస్పత్రి ఈ ఏడాది ఆగస్టు మూడో తేదీన ప్రారంభమైంది.రూ.2 కోట్ల విలువైన అధునాతన వైద్య పరికరాలతో విజయవంతంగా సేవలందిస్తోంది. మరో రూ. 9.5 కోట్లతో రిటెయినింగ్‌వాల్, అంతర్గత సీసీ రోడ్లు వంటి సదుపాయాలు సమకూర్చుకోనుంది. ప్రస్తుతం పల్నాడుతోపాటు బాపట్ల, ప్రకాశం జిల్లాల వాసులకూ ఈ ప్రభుత్వాస్పత్రి పెద్ద దిక్కుగా మారింది. రోజుకు 300 మందికి తగ్గకుండా రోగులు ఆస్పత్రికి వచ్చి చికిత్స పొంది ఆనందంగా తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రాంతంలో జాతీయ రహదారి ఉండడంతో నిత్యం జరిగే రోడ్డు ప్రమాద బాధితులకు ఈ ఆస్పత్రి ఆపద్బాంధవిలా మారింది.



స్మార్ట్ ఐసీయూలో రోగిని పరామర్శిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని (ఫైల్)

స్పెషలిస్టు వైద్య సేవలు..

ఆస్పత్రి ప్రారంభానికి ముందే వైద్యులు, వైద్య సిబ్బందితో కలిపి మొత్తం 96 మందిని ఇక్కడ వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు నియమించారు. ఇందులో వైద్యులే 23 మంది ఉన్నారు. వీరిలో జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఈఎన్‌టీ, ఎముకలు, కంటి వంటి స్పెషలిస్టు డాక్టర్లు ఉండడం విశేషం.

స్మార్ట్ ఐసీయూ భళా

ఇదే ప్రాంగణంలోని పాత సీహెచ్‌సీ భవనంలో స్మార్ట్ ఐసీయూను సెప్టెంబర్ 30న ఏర్పాటు చేశారు. హృద్రోగులను మెరుగైన వైద్యం నిమిత్తం తరలించే సమయం లేనప్పుడు ఇక్కడి నుంచే రోగికి ఆన్‌లైన్‌లో అత్యవసర సేవలు అందేలా ఏర్పాట్లు చేశారు. గుండెపోటుకు అత్యవసరమైన సమయంలో వాడే రూ. 40వేలు విలువ చేసే టెనెక్ట్‌ప్లేస్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి.

ప్రసూతి సేవలకు ప్రశంసలు

ఆస్పత్రి సూపరింటెండెంట్ సహా ముగ్గురు గైనకాలజిస్టులు ఇక్కడ అందుబాటులో ఉన్నారు. నెలకు కనీసం 76 కాన్పులు తగ్గకుండా జరుగుతున్నాయి. గత నెల రోజుల వ్యవధిలోనే 30 సిజేరియన్లు జరిగాయి. వీటితోపాటు ఇతర శస్త్రచికిత్సలూ ఇక్కడ జరుగుతున్నాయి. ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ వైద్య సేవలూ అందుబాటులో ఉన్నాయి. పిల్లల వైద్య నిపుణులూ అందుబాటులో ఉన్నారు. న్యూ బోర్న్ స్టెబిలైజింగ్ యూనిట్(ఎన్‌బీఎస్‌యూ) ఏర్పాటుతో అప్పుడే పుట్టిన పిల్లలకు వచ్చే రుగ్మతలకు అధునాతన చికిత్స అందుతోంది. దివ్యాంగులకు సదరం క్యాంపు సేవలూ లభిస్తున్నాయి.



ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న బాలింతలు

ఖర్చు లేకుండా ప్రసవం



తొలికాన్పులోనే బిడ్డ అడ్డం తిరగడంతో మా కుటుంబ సభ్యులు ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. ఇక్కడి డాక్టర్లు రూపాయి ఖర్చు లేకుండా ఆపరేషన్ చేసి బిడ్డను తీశారు. మందులు అన్నీ ఉచితంగానే ఇచ్చారు.

– చేగూరి అపర్ణ, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

ఆందోళన పోయింది



నాకు ఇది తొలి కాన్పు. ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీయాలన్నారు. ఆందోళనకు గురయ్యా. డాక్టర్లు భరోసా ఇచ్చి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం నేను, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నాం.

బి.శిల్పాబాయి, నాగరాజుపల్లె, బాపట్ల జిల్లా

పేదల జీవితాలకు భరోసా...



ఇది నాకు రెండో కాన్పు. ఆపరేషన్ చేసి బిడ్డను తీశారు. ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఇక్కడి వైద్య సిబ్బంది ఎంతో శ్రద్ధగా చూసుకున్నారు. డాక్టర్లు ధైర్యం చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందించారు. ఇలాంటి ఆసుపత్రులు పేదల జీవితాలకు భరోసా కల్పిస్తాయి.

–వల్లెపు సరస్వతి, ఉప్పరపాలెం, పల్నాడు జిల్లా

పూర్తి స్థాయిలో వైద్య సేవలు



ఆస్పత్రిలో సమస్యలూ లేవు. అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సమకూరుస్తున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు.

– డాక్టర్ కేవీ లక్ష్మీకుమారి, ఆస్పత్రి సూపరింటెండెంట్, చిలకలూరిపేట

ఏపీ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- మంత్రి మేరుగ నాగార్జున
- వలివేరులో వై ఏపీ నీడ్స్ జగన్



వలివేరు(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. చుండూరు మండలం వలివేరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ సచివాలయం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలకు రూ.41,18,16,320 ఖర్చు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు 95 శాతం అమలు చేశారని పేర్కొన్నారు. నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపుల మహిళలకు రుణాలు రద్దు చేస్తానని చెప్పి మోసం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత విడతల వారీగా డ్వాక్రా గ్రూపు మహిళల అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు.

92 ఏళ్ల తర్వాత కుల గణన

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కులాలను అభివృద్ధి చేసేందుకు ఈనెల 27 వ తేదీ నుంచి రాష్ట్రంలో కుల గణన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 92 సంవత్సరాల తర్వాత కుల గణన చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఎంపీపీ జాలాది రూబేను, జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య, ఉపసర్పంచ్ విప్పలవెంకటరామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎ.రఘురామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ జి.శివరామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు వుయ్యూరి అప్పిరెడ్డి పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి 30 పడకల కేటాయింపు



గుంటూరు మెడికల్ :గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ 30 పడకలు కేటాయించారు. మంగళవారం ఆ వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో లివర్ మార్పిడి శస్త్ర చికిత్సలను ప్రారంభించడం జరుగు తోందన్నారు. ఇప్పటివరకు ఏడెనిమిది పడకలుగా ఉన్న గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాన్ని 30 పడకలకు పెంచాలని నిర్ణయించామన్నారు.

నెఫ్రో ఐసీయూ స్థానంలో న్యూరో సర్జరీ

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నెఫ్రో ఐసీయూను న్యూరో సర్జరీ ఐసీయూగా మారుస్తున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ అన్నారు. వార్డులో 20 పడకలను న్యూరో సర్జరీకి కేటాయిస్తున్నామని చెప్పారు. న్యూరో సర్జరీకి తలకు గాయాలై, ప్రమాదం అంచున ఉన్నవారు వస్తుంటారన్నారు. వారికి చికిత్స చేయాలంటే ప్రైవేటు ఆసుపత్రిలో కనీసం రోజుకు రూ. లక్ష ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. న్యూరో సర్జరీవార్డు ఆపరేషన్ థియేటర్‌లకు, బ్లడ్ బ్యాంక్‌కు అందుబాటులో ఉంటుందన్నారు. రోగులకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతోందన్నారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు



లక్ష్మీపురం(గుంటూరువెస్ట్): దక్షిణ మధ్య రైల్వే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం గుంటూరు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్–కొల్లాం(07129) ప్రత్యేక రైలు డిసెంబర్ 24, 31వ తేదీలలో నడుస్తుందని తెలిపారు. ఈ రైలు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 11.55 గంటలకు కొల్లాం స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. కొల్లాం–సికింద్రాబాద్(07130) మధ్య డిసెంబర్ 26వ తేదీన ప్రత్యేక రైలు నడుస్తుందని తెలిపారు. ఈ రైలు కొల్లాం స్టేషన్ నుంచి రాత్రి 2.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.55 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్‌పడి, జొలర్‌పట్టి, సేలం, ఈరోడ్, తిరూపూర్, కోయంబత్తూర్, పాలకాడ్, త్రిసూర్ మీదుగా నడుస్తాయని తెలిపారు.

యార్డులో 36,667 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 36,117 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 36,667 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 24,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.8,000 నుంచి రూ.23,000 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.8,000 నుంచి 24,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.12,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 10,812 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.2000, గరిష్ఠ ధర రూ.2900, మోడల్ ధర రూ.2500 వరకు పలికింది.

నేటి నుంచి ఏపీ ఈఏపీసెట్ తుది విడత కౌన్సెలింగ్

బైపీసీ స్ట్రీమ్ ఫార్మా, బయో టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీ ఈఏపీసెట్–2023 బైపీసీ స్ట్రీమ్ తుది విడత ప్రవేశాల ప్రక్రియ బుధవారం ప్రారంభం కానుంది. మొదటి విడతలో భర్తీ కాగా మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు తుది విడత వెబ్ బేస్డ్ కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏపీ ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. బీ–ఫార్మసీ, ఫార్మాడీ, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశానికి మొదటి విడతలో నిర్వహించిన కౌన్సెలింగ్‌కు హాజరు కాని విద్యార్థులు బుధ, గురువారాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపుతోపాటు ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. విద్యార్థులు ప్రైవేటు ఇంటర్నెట్ కేంద్రాలతో పాటు వివిధ ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్, ఆప్షన్ల నమోదు నిర్వహించుకోవచ్చు. కాగా విద్యార్థులు అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లను ఎంపిక చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లోనే పరిశీలన చేయనున్నారు. సర్టిఫికెట్ల పరిశీలన విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 22, 23, 24వ తేదీల్లో కళాశాలలను ఎంపిక చేసుకునేందుకు వెబ్ బేస్డ్ కౌన్సెలింగ్‌లో పాల్గొని ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. ఈనెల 25న ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశాన్ని కల్పించిన ఉన్నత విద్యామండలి 27న సీట్ల కేటాయింపు జరపనుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 28, 29, 30వ తేదీల్లో కళాశాలల్లో చేరాల్సి ఉంది. బైపీసీ స్ట్రీమ్ తుది విడత కౌన్సెలింగ్‌కు సహాయకంగా గుంటూరు శివారు నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏపీ ఉన్నత విద్యామండలి సైట్‌లో సమగ్రమైన వివరాలతో కూడిన నోటిఫికేషన్‌ను సందర్శించాలి.

దుర్గమ్మ సేవలో ఇంగ్లాండ్ అండర్–19 క్రికెట్ టీం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంగ్లాండ్ అండర్–19 క్రికెట్ బృందం మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకుంది. బృందంలోని 19 మంది క్రికెటర్లను ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు కట్టా సత్తెయ్య, బుద్దా రాంబాబు, కేసరి నాగమణి సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం పాలక మండలి సభ్యులు, ఆలయ ఏఈవో చంద్రశేఖర్ క్రికెటర్లకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆ ప్రాంగణంలో కలియ తిరుగుతూ ఆలయ నిర్మాణం, విశిష్టతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజగోపురం ఎదుట ఫొటోలు, సెల్ఫీలు దిగారు. ఇంగ్లాండ్ క్రికెటర్లను చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. విజయవాడ ఎలా ఉందంటూ పలువురు మహిళా భక్తులు వారిని అడగడంతో వారు పక్కనే ఉన్న బృందం పర్యవేక్షకుడిని అడిగి సమాధానం చెప్పడం అందరినీ ఆకట్టుకుంది.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటి మట్టం మంగళవారం 524.50 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎడమ కాలువకు 2,926, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 23,618, ఎస్‌ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.



శ్రీశైలం జలాశయం నీటిమట్టం 840.40 అడుగుల వద్ద ఉంది.

ఓటర్ల జాబితా రూపకల్పనలో నిబద్ధతతో పనిచేయాలి

అబ్జర్వర్ డాక్టర్ పోలా భాస్కర్

బాపట్ల: ఓటర్ల జాబితా రూపొందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ డాక్టర్ పోలా భాస్కర్ చెప్పారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీపై ఎన్నికల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్షించారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను చట్టబద్ధంగా నాణ్యతతో పరిష్కరిస్తే సమస్యలు, ఫిర్యాదులే ఉండవని స్పష్టం చేశారు. అధికారులు అత్యంత బాధ్యతతో పనిచేయాల్సి ఉందన్నారు. బీఎల్ఓలకు క్షేత్రస్థాయిలో అవగాహన లేకపోవడం, ప్రజలను చైతన్య పరచకపోవడంతో దరఖాస్తులు, ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఒకే ఇంటి నెంబర్‌పై పది మంది ఓటర్లకు మించి ఓట్లు ఉండరాదన్నారు. బాపట్ల జిల్లాలో 773 ఓట్లు విచారణ చేయకుండా పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. ఓట్ల తొలగింపు దరఖాస్తులు రెండు శాతానికి మించి వస్తే ఏఈఆర్‌ఓలు స్వయంగా క్షేత్రస్థాయిలో విచారించాలన్నారు. సవరణ ఓటర్ల జాబితా తయారీలో రాజకీయపార్టీల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు సమన్వయ కమిటీ సమావేశాలు విధిగా నిర్వహించాలన్నారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు వ్యక్తిగత సంతృప్తితో పనిచేస్తే అనుకున్న లక్ష్యాలు చేరుకోగలమన్నారు. ఓటర్ల కోసం ప్రతిరోజూ డీఆర్‌ఓ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించాలన్నారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి తుది ఓటర్ల జాబితా తయారీకి అధికారులు సమాయత్తం కావాలన్నారు. బీఎల్‌ఓలకు గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో అర్హులైన విద్యార్థులందరికీ ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ డాక్టర్ భాస్కర్ పక్కన కలెక్టర్ రంజిత్‌బాషా

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించాలి

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అత్యంత పారదర్శకతతో సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ కోసం 4,42,357 గృహాలను బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రతి కేంద్రానికి బీఎల్‌ఓను నియమించామని తెలిపారు. ప్రతి మంగళవారం నియోజకవర్గం, మండలస్థాయిలో, ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి నుంచి ఇప్పటివరకు 1,34,502 దరఖాస్తులు రాగా, 1,03,537 విచారణ పూర్తిచేసి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసినట్లు తెలిపారు. 13,769 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉందన్నారు. మిగిలిన దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఓట్ల తొలగింపు కోసం పదికి మించి 162 మంది ఎనిమిది వేల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు గుర్తించామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన నలుగురిపై కేసులు నమోదు చేశామని, సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. పలు అంశాలను రాజకీయపార్టీల నాయకులు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. సమావేశంలో జేసీ సీహెచ్ శ్రీధర్, డీఆర్వో పి వెంకటరమణ, ఆర్డీవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్‌ఓలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. నిజాంపట్నంలో రూ.902కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక స్పందన కార్యాలయం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. మత్స్యకారులకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. వేట నిషేధం సమయంలో కూడా మత్స్యకారులను ఆదుకుంటుందన్నారు. వేట సమయంలో కూడ చిన్న చేపలను వేట సాగించవద్దని సూచించారు. జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు భూశంకర్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారులకు అన్ని పథకాలు అమలు జరిగేలా చూస్తున్నామన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో మంజూరైన చేపల రవాణ వాహనాలను, ఫిష్ ఆంధ్రా పథకంలో మంజూరైన వాహనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సీహెచ్.శ్రీధర్, మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొక్కిలిగడ్డ చెంచయ్య, కన్నా మామిడియ్య, కొల్లాటి ఏడుకొండలు, మోపిదేవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులకు వాహనాలు అందిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

సంక్షేమ గళం



పుస్తకాలు ముందే అందుతున్నాయి..



విద్యార్థులకు చదువులు చెప్పేందుకు ప్రభుత్వం అని వసతులు కల్పిస్తుంది. క్లాసుల ప్రారంభానికి ముందే విద్యార్థులు పుస్తకాలు నోట్ పుస్తకాలు అందుతున్నాయి. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలను తలపిస్తూ అందంగా ముస్తాబౌతున్నాయి. డిజిటల్ క్లాస్ రూమ్, గ్రీన్ బోర్డు వంటి ఎన్నో వసతులు కల్పించింది. విద్యార్థులు కూడా గతంలో కంటే ఇప్పుడు ఇంగ్లిష్ మీడియం బాగా చదువుతున్నారు. మా వైపు నుంచి కూడా విద్యార్థులకు మంచి ఆరోగ్యవంతమైన చదువు అందిస్తున్నాం.

– నూతలపాటి రామారావు, ఉపాధ్యాయుడు, పంగులూరు

సొంతింటి కల నెరవేరింది..



ఎంతో కాలంగా సొంతిల్లు కట్టుకోవాలనే కోర్కె ఇప్పటికి నెరవేరింది. చేనేత పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాం. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి.. పోయాయి. ఇంటి స్థలం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. కానీ జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కసారి అర్జీ పెట్టాం. అంతే వెంటనే ఇంటి స్థలంతోపాటు ఇల్లు మంజూరు చేశారు. ఇంటి నిర్మాణానికి అధికారులు సహకారం, విద్యుత్ మీటరు ఉచితంగా ఇచ్చారు. నెల రోజుల కిందటే ఇంట్లో చేరాం. సంతోషంగా ఉంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– గుత్తి వెంకట సుబ్బరావమ్మ, చల్లారెడ్డిపాలెం జగనన్న కాలనీ, వేటపాలెం మండలం

ఇంగ్లిష్ మీడియంతో జీవితాల్లో వెలుగులు..



జగనన్న ప్రభుత్వం మా పేదల జీవితాల్లో వెలుగు నింపింది. మా పాప మద్దిరాల సంజన పంగులూరులో 4వ తరగతి చదువుతోంది. అంతే కాదు మధ్యాహ్నం రుచికరమైన భోజనం పెడుతున్నారు. పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు, బూట్లు వంటి అన్నీ ఉచితంగా అందుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, బూట్లు, కొత్త డ్రస్సులు, టైలు వేసుకొని వెళ్తుంటే మా పాప నేను కూడా ప్రైవేటు స్కూలుకు వెళ్తానని మారం చేసేది. కానీ ఇప్పుడు మా ఊరి స్కూల్లోనే అన్నీ ఇచ్చారు. సంతోషంగా ఉంది. ప్రతి సంవత్సరం అమ్మఒడి డబ్బులు కూడా పడుతున్నాయి. జగనన్న తోడు ఉండగా మా పాప చదువుకి, నాకు ఎలాంటి చింత లేదు.

– మద్దిరాల నాగలక్ష్మి, విద్యార్థిని తల్లి, పంగులూరు

క్లుప్తంగా

నేడు నగరంలో 'జగనన్నకు చెబుదాం'

నగరం: జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎం.ప్రమీల మంగళవారం తెలిపారు. స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా హాజరవుతారని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చైన్ స్నాచర్ అరెస్ట్
బంగారు ఆభరణాలు, బైక్ స్వాధీనం

గుంటూరు రూరల్: ఒంటరిగా ఉన్న మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగతనాలకు పాల్పడే వ్యక్తిని నల్లపాడు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అడవితక్కెళ్లపాడులోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రాంబాబు నిందితుని వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కూచిపూడి కనికరం అనేమహిళ సాయంత్రం సమయంలో ఒంటరిగా ఇంటికి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి మెడలోని బంగారు గొలుసును అపహరించాడనే బాధుతురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ఆదేశాలమేరకు సౌత్‌జోన్ డీఎస్పీ ఎండీ మహబూబ్‌బాషా పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేపట్టామన్నారు. దర్యాప్తులో భాగంగా ఏటుకూరు రోడ్డు సుగాలీ కాలనీకి చెందిన సమ్మిడి నరసింహ అనే వ్యక్తి గోతాలు కుట్టుకుంటూ జీవిస్తుంటాడు. ఈ క్రమంలో తాగుడు, వ్యసనాలకు బానిసయ్యాడు. వ్యసనాలకు డబ్బులు సరిపోకపోవటంతో సుళువుగా డబ్బు సంపాదించేందుకు చోరీలను ఎంచుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 7వ తేదీన హౌసింగ్ బోర్డ్ కాలనీలో చోరీకి పాల్పడ్డాడు. సంఘటనా స్థలం వద్ద సీసీ ఫుటేజ్ తదితర ఆధారాల ప్రకారం నిందితుడిని గుర్తించి ఈనెల 20వ తేదీన వై జంక్షన్ వద్ద అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు తాను చేసిన చోరీలను ఒప్పుకున్నాడన్నారు. ఈనెల 7వ తేదీన ఏటీ అగ్రహారం 8వ లైనులో ఒక మహిళ మెడలోని గొలుసు అపహరించినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 39 గ్రాముల బంగారు ఆభరణాలు సుమారు రూ.2 లక్షల విలువ చేసేవి, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని కోర్టుకు అప్పగించి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు చేధనలో ప్రతిభ చూపిన సీఐని, ఎస్ఐ అశోక్, సిబ్బంది కె.సుబ్బారావు, షేక్ జాన్‌సైదా, మస్తాన్‌వలిని ఉన్నతాధికారులు అభినందించారన్నారు.

పూల వనం.. ఆదాయం భళా

మల్లె మరువం దవనం మనసెప్పుడూ పరిమళమే.. పూలతో మనసు పులకిస్తోంది. ప్రతి ఇంటా శుభకార్యాలకు తప్పనిసరి.. మన సమాజంలో పూలకు ఉన్న ప్రాముఖ్యం తెలిసిందే.. అవసరాల దృష్ట్యా రైతులు పూల సాగు చేపట్టారు. అనేక రకాల పూల సాగుకు వెదుళ్లపల్లి ప్రసిద్ధి చెందింది.

ఊరంతా పూలసాగే
- 25 రకాల పూల సాగు
- 2 వేల ఎకరాల్లో పంట
- వెదుళ్లపల్లే కేంద్రంగా మార్కెట్


వెదుళ్లపల్లిలో సాగులో ఉన్న బంతిపూల తోటలు

బాపట్లటౌన్: పూల సాగుకు బాపట్ల ప్రాంతం అనుకూలంగా ఉంటోంది. ఇక్కడ విరివిగా రైతులు సాగు చేపట్టి ఆదాయం పొందుతున్నారు. మండలంలోని వెదుళ్లపల్లి పూలమార్కెట్ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. జిల్లాలోని బాపట్ల, చీరాల మార్గమధ్యలో ఏ గ్రామానికి వెళ్లినా రంగురంగుల పూలసాగుతో అలరిస్తున్నాయి. ఒక్కో కుటుంబం కనిష్ఠంగా 15 సెంట్ల నుంచి గరిష్ఠంగా రెండు ఎకరాల వరకు పూలతోటలను సాగుచేస్తున్నారు. అన్ని గ్రామాల్లో కలిపి సుమారు 2,000 ఎకరాలు సాగులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మండలంలోని వెదుళ్లపల్లి, బేతపూడి, మహాత్మాజీపురం, కుక్కలవానిపాలెం, కొత్తపపాలెం తులసినగర్, వృక్షనగర్, మహాత్మాజీపురం, మరుప్రోలువారిపాలెం, పోతురాజుకొత్తపాలెం, వైఎస్సార్ నగర్, సుబ్బారెడ్డిపాలెం, మున్నంవారిపాలెం, దరివాదకొత్తపాలెం, ఉప్పరపాలెం, పట్టణంలోని చిల్లరగొల్లపాలెం గ్రామాల్లోని ప్రజలు సాగు చేపట్టారు.

వైఎస్సార్ పుణ్యమే...

2004 ముందు ఆయా గ్రామాల్లోని పొలాలు నిరూపయోగంగా ఉండేవి. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయిన తర్వాత ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకంతో ఆయా ప్రాంతాల్లోని సన్న, చిన్నకారు రైతులంతా వారికున్న పొలాల్లో పూల తోటల సాగుకు శ్రీకారం చుట్టారు. బాపట్ల పరిసర ప్రాంతాల్లో సాగు చేసే పూలతో పాటు పూల మధ్యలో ఉపయోగించే లైన్‌ఆకు, తులసి, మరువం ఆకులను కూడా విస్తృతంగా పండించడం ప్రారంభించారు. ఈ విధంగా సాగుచేసిన పూలను చుట్టుపక్కల గ్రామాల నుంచి వెదుళ్ళపల్లి పూలమార్కెట్‌కు తరలిస్తారు. అక్కడివచ్చిన వ్యాపారస్తులు ఇక్కడి పూలను కొనుగోలు చేసుకొని తిరుపతి, విజయవాడ, కడప, నెల్లూరు జిల్లాలతోపాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు కు కూడా పూలను ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడ సాగుచేసే పూల సాగు వలన ప్రత్యక్షంగా...పరోక్షంగా సుమారు 15 వేల మందికి ఉపాధి పొందుతున్నట్లు సమాచారం.

ఓటరు నమోదులో సమాచారం తప్పనిసరి

ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్

చినగంజాం: కొత్త ఓటరు నమోదు, చనిపోయిన ఓటర్లు, ఓట్లు బదిలీ విషయంలో బూత్ స్థాయి అధికారులు పూర్తి సమాచారం సేకరించాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కడవకుదురు గ్రామ పంచాయతీ పరిధిలో పోలింగ్ బూత్‌లను సందర్శించి అనంతరం ఎంపీపీ పాఠశాల పోలింగ్ కేంద్రంతో నిర్వహించిన బూత్ స్థాయి అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సరోజిని, ఈఆర్ఓ వెంకట నారాయణ, తహసీల్దార్ పీ పార్వతి, డీటీలు శ్రీకాంత్, సుబ్బారావు, బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అబ్జర్వర్‌ను కలిసిన ఆమంచి

ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోల భాస్కర్‌ను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం కడవకుదురులో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.


ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్‌కు సమస్యను వివరిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

బీఎల్ఓలు సక్రమంగా పనిచేయాలి

చీరాల టౌన్: ఎన్నికల నియమ నిబంధనలపై బీఎల్ఓలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి.. సక్రమంగా పనిచేస్తేనే పక్కాగా ఓటర్ల జాబితా తయారవుతుందని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ సూచించారు. జిల్లాకు ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్‌గా నియమితులైన ఆయన మంగళవారం జిల్లాలో తొలిసారిగా చీరాలలో పర్యటించారు. పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఉన్న సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలోని 98 నంబర్ పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులు, విద్యుత్ సౌకర్యం, దివ్యాంగుల కోసం ర్యాంపుల పనులను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో మృతుల పేర్లను తొలగించే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటుగా వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో 1,97,532 మంది ఓటర్లు ఉండగా 280 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా విచారించి ఓట్ల తొలగింపులో బీఎల్ఓలు కీలకపాత్ర పోషించాలని కోరారు. ఎన్నికల విధులను నిర్వహిస్తేనే ఓటర్ల జాబితాలో తప్పులు, డబుల్ ఎంట్రీలు లేకుండా జాబితా తయారవుతుందని పేర్కొన్నారు. మృతుల ఓట్లు తొలగింపు, నూతన ఓట్లు నమోదు, చిరునామాలు, ఓటు బదిలీ అర్జీలను రెండు సార్లు క్షుణ్ణంగా విచారించాలన్నారు. ఎన్నికల విధులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, చీరాల ఆర్డీఓ సరోజినిరెడ్డి, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర రావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఉన్నారు.

అథ్లెటిక్స్‌కు యడ్లపల్లి విద్యార్థుల ఎంపిక

చుండూరు(భట్టిప్రోలు): రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో చుండూరు మండలం యడ్లపల్లిలోని ఆలపాటి వెంకట్రామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కుర్రా శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. 400 మీటర్ల విభాగంలో వి.ఉషశ్రీ, పి.రాము, ఐదు కిలో మీటర్ల విభాగంలో జె.అజిత్, జావలిన్ త్రో విభాగంలో డి.ప్రియాంక, ప్రథమ స్థానాల్లో నిలిచి సత్తా చాటినట్లు చెప్పారు. వీరు డిసెంబర్ 2వ వారంలో కాకినాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ వేమూరి శరత్‌బాబు, విద్యార్థులను హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

జాతీయ ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

జే పంగులూరు: జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం రమాదేవి మంగళవారం తెలిపారు. గత వారం కాకినాడలో అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు నిర్వహించగా పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. తొమ్మిది మంది క్రీడాకారులు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కావడం సంతోషంగా ఉందన్నారు. వారిలో చెన్నూరి బాజీబాబు, నక్కా భరత్‌కుమార్, ఇందుర్తి ప్రవీణ్‌కుమార్ మంచి ప్రతిభను కనబరిచి జాతీయ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈసందర్భంగా ఎంపికైన క్రీడాకారులను, శిక్షణ అందించిన రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డిని ఎంఈఓ నాగభూషణం, వీరాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.


జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

మహిళల ఆరోగ్యమే దేశానికి బలం

తాడేపల్లిరూరల్: ప్రతి కుటుంబంలోనూ మహిళల పాత్ర ఎంతో ఉంటుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దేవస్థానంలో జీయర్ ట్రస్ట్ సారథ్యంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల ఉచిత ఆరోగ్య శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. త్రిదండి చిన్నజీయర్ స్వామితో కలసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబం కోసం మహిళలు తమ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ఎంతో శ్రమించి బరువు బాధ్యతలను మోస్తున్నారన్నారు. మధ్యతరగతి వారు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా అనారోగ్యాన్ని వీరు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉంటారన్నారు. అటువంటి వారికి వైద్యపరమైన సహాయం అందించేందుకు జీయర్ ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. సుమారు 500 మందికి పైగా మహిళలకు ఈ శిబిరంలో గర్భాశయ ముఖద్వార, రొమ్ము పరీక్షలు, హృదయ సంబంధిత వ్యాధులు, చెవి, నేత్ర, దంత వ్యాధులు, కాలేయం, గ్యాస్ట్రిక్ ట్రబుల్, వెన్ను నొప్పి వంటి అనారోగ్య సమస్యలకు వైద్యులు వెంకటప్పయ్య, శ్రీహర్ష, పరిమళ, శిరీష, టి.మొబైల్ ఫౌండేషన్ ఉమెన్స్ హెల్త్ క్యాంప్, వికాస తరంగిణి మహిళా ఆరోగ్య వికాస్, వంశీ హార్ట్ సెంటర్, దీన్ దయాల్ శ్రవణ్ ఫౌండేషన్, విజయవాడ రావెళ్ళ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గోకరాజు గంగరాజు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా, డిప్యూటీ కమిషనర్ రవీంద్రనాథ్, కార్యక్రమ సమన్వయకర్త మాధవి రవీంద్ర, ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, రఘునాథ స్వామి, విఠల్ బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు వేదికపై చిన్నజీయర్ స్వామి

ట్రాక్టర్ బోల్తా కొట్టి డ్రైవర్ మృతి

బల్లికురవ: పొలం దున్నేందుకు ట్రాక్టర్ కాలువకట్టపై వెళ్తుండగా మలుపులో అదుపుతప్పి బోల్తా కొట్టడంతో డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటన మంగళవారం మండలంలోని అద్దంకి బ్రాంచి కాలువ నుంచి గుంటుపల్లి మేజర్ కాలువ కట్టపై చోటుచేసుకుంది. వివరాలు.. కొమ్మినేనివారిపాలేనికి చెందిన మొరసా పూర్ణచంద్రరావు పొలాన్ని దున్నేందుకు డ్రైవర్ ఉప్పుతాళ్ల రవి కుమార్(36) గ్రామం నుంచి బయలుదేరి వెళ్లిన అరగంటకే ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకుని ట్రాక్టర్ యజమాని గ్రామస్తులు వచ్చి ట్రాక్టర్ కిందపడిన రవికుమార్‌ను తీసి ట్రాక్టర్‌ను లేపారు. అప్పటికే డ్రైవర్ రవికుమార్ చనిపోయాడు. ఘటనా స్థలాన్ని ఏఎస్ఐ సీ బాలకృష్ణ పరిశీలించారు. మృతుడికి భార్య రమాదేవి, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.


రవికుమార్ మృతదేహం

జగనన్న హయాంలో
ఆధునికంగా గ్రంథాలయ వ్యవస్థ


మాట్లాడుతున్న మందపాటి శేషగిరిరావు

గుంటూరు ఎడ్యుకేషన్: గ్రంథాలయ వ్యవస్థను సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వ ఆధునికంగా తీర్చిదిద్దిందని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు పేర్కొన్నారు. అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శేషగిరిరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఒక సజీవ వ్యవస్థగా సమాజంతో మమేకమై ఉన్నాయని, ఈ వ్యవస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక గ్రంథాలయాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రోత్సహిస్తోందని, డిజిటల్ గ్రంథాలయాల వ్యవస్థను జగనన్న ప్రభుత్వం గ్రామస్థాయిలో పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించామని వివరించారు. వారోత్సవాల్లోనే కాకుండా నిత్య జీవితంలో ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి, విజ్ఞానదాయక పుస్తకాలను చదవడాన్ని అలవాటుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల రూపు, రేఖలను మార్చివేసిన ప్రభుత్వం పాఠకులు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేసిందని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయాలని సూచించారు. పౌర గ్రంథాలయ శాఖ డెప్యూటీ డైరెక్టర్ షేక్ పీర్ అహ్మద్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఉద్యోగార్థులకు అందుబాటులో రీడర్స్ ఆన్ డిమాండ్ ద్వారా అవసరమైన పుస్తకాలను అందజేస్తామని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ దీక్షితులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలని, గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయటం ద్వారా ఎంతో జ్ఞానాని పెంపొందించుకోవచ్చన్నారు. ఈసందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టారు, విశ్రాంత వాణిజ్య పన్నుల శాఖాధికారి కె. చంద్రశేఖరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ఝాన్సీలక్ష్మి, గ్రంథ పాలకులు ఎస్.నాగిరెడ్డి, ఐవీ దుర్గారెడ్డి పాల్గొన్నారు.

25న కేఎల్‌యూ స్నాతకోత్సవం
4465 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు. విజయవాడ నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 4,465 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలియజేశారు. గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 38 మంది విద్యార్థులకు బంగారు, 41 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు చెప్పారు. కేఎల్‌యూ స్నాతకోత్సవం కార్యక్రమానికి ప్రపంచ సైన్స్ అకాడమీ అధ్యక్షుడు, ఇటలీకి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కరీం ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యసిస్తారని, భారతరత్న అవార్డు గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త సి.ఎన్.ఆర్ రావు, జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైన్స్ రీసెర్చ్ సెంటర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కులకర్ణి, తెలుగు చలనచిత్ర నటుడు మురళీ మోహన్ గౌరవ అతిథులుగా పాల్గొంటారన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, డీన్ కిషోర్ బాబు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్, 3సం॥లలో BSc, BCom, BA లక్షై సంప్ర: శ్రీ సత్యసూర్య కాలేజ 4/18 బ్రాడీపేట, గుంటూరు. 9346446079

SPOKEN ENLGISH
■ ఇంగ్లీష్ 60రోజులలో 60గ॥లతో ఆఫ్/ఆన్‌లైన్ క్లాసులు వాట్సప్ ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజుల ఫ్రీ క్లాసులకు రండి. ప్రామాణిక 10/4 అరండల్ పేట,మాలకొండయ్యకాలనీ,Gnt:9440539029

REAL ESTATE

PLOT FOR SALE
■ స్మార్ట్ సిటీ విశాఖపట్నం : భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో VMRDA అప్రూవల్ లే అవుట్స్‌లో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్ : 86397 65271

SERVICES
■ షూరిటీ, సెక్యూరిటీ, వ్యక్తిగత, వ్యాపార, వ్యవసాయంపై అతి తక్కువ వడ్డీతో రుణం ఇవ్వబడును. Mr. Rohit Wonder Capital PH: 9041114468

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9659057777
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338

HOME CARE SERVICES
■ అన్నపూర్ణ హోమ్ కేర్ : వంట/ఇంటి పని, పిల్లలను వృద్ధులను, పేషెంట్ లను 24 గం. చూసుకోవడానికి నమ్మకమైన పని వారిని మీ ఇంటి వద్దకే పంపగలము ✆ 8948164393

MISSING
■ చెరుకూరి మనోజ్‌కుమార్ S/o లేటు వెంకటపతిరావు D.No: 6-92/3 వరద గ్రామం పెదకూరపాడు (మం) పల్నాడు జిల్లా. నా పేరిట పిడుగురాళ్ళ సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు రిజిస్ట్రారు కాబడిన 7993/2022వకు సవరణ దస్తావేజు 2389/2023 ఒరిజినల్ ది. 7-11-2023న యుకోబ్యాంక్ ధరణికోట నుండి అమరావతి వస్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు తెలియజేయండి:9390228623

■ దస్తావేజులు పోయినవి. శ్రీ వీరాంజనేయ కాటన్ జిన్నింగ్ మిల్ వాటికి సంబంధించిన దస్తావేజు నెం. 2079/1983 ఒరిజినల్ దస్తావేజులు 11/9/2023 కూర్నూతల గ్రామం నుండి 5వమైలు జిరాక్స్ కోసం వెళ్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ నెంబరుకు తెలియపర్చగలరు:9848184989

WANTED
■ MUS PVT LTD కంపెనీని సోషల్ మీడియాలో ప్రమోట్ చేయడానికి & డేటా ఎంట్రీ ఎంప్లాయిస్ కావలెను. మంచిజీతం:9493180043
■ IFB Service Center ఫిమేల్ టెలి కాలర్స్ కావలెను. Qul: ఇంటర్, Sal: 7000 - 8000. Cont: 99664 52555
■ Youtube శారీస్ ఛానల్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన స్టాఫ్ (Male & Female) కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 9849414145
■ మేల్ క్లాస్ ఇన్‌ఛార్జ్‌లు మరియు టెలికాలర్స్ కావలెను. విద్యార్హతలు: Any Degree/ B.Tech జీతం: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. మాస్టర్‌మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. సంప్రదించగలరు. 92484 45648
■ విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th పాస్, 50సం॥పై వయస్సు వారు, హౌస్ వైఫ్స్ కావలెను. 9989909698
■ Wanted D.Ed / Graduate Lady Teachers for Pre - Primary and Primary Classes. Salary is negotiable. Sri Satya Sai ideal School, Chowtra, Guntur-3. ✆ 0863-2222114
■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్లను చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561
■ గుంటూరు YPD సంస్థలైన B.Sc నర్సింగ్ కాలేజిలో పనిచేయుటకు M.Sc, B.Sc ఫ్యాకల్టీ మరియు వార్డెన్లు, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9440884200, 9346925687
■ గుంటూరుసిటీలో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్+ కస్టమర్‌సపోర్ట్, కం॥ఆపరేటర్-80" కావలెను.నోటార్గెట్స్,9:30AM-6PM,P/T, F/T జీ:8000-15000 :7780189456,7406286538
■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు బోనస్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53500, 82475 00792
■ UC Info Tech సంస్థ నందు (20,000/- to 25,000/-) పనిచేయుటకు వయస్సు : 18-28 లోపు (Unmarried) యువతీ, యువకులు కావలెను. (10th - PG) ఉచిత వసతి కలదు. ఫోన్: 77996 54777, 93905 28568
■ తెనాలిలోని ప్రముఖ హాస్పిటల్ నందు రిసెప్షనిస్ట్(M) ల్యాబ్‌టెక్నీషియన్ (M), OT టెక్నీషియన్, నర్సింగ్ స్టాఫ్, ఫార్మాసిస్ట్, అకౌంటెంట్ కావలెను. ✆08644-355801, 9666354489
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736326
■ Wanted male and female marketing executives to work in a reputed constructions company in Guntur. Qul : Any degree with computer skills & good english :9885499898
■ కృష్ణసాయిక్లాత్‌శారీస్ నందు వర్క్ చేయుటకు అనుభవం కల్గిన సేల్స్‌మెన్స్, హెల్పర్స్ స్త్రీ/ పురుషులు కావలెను.సంప్ర॥ 4/1 అశోక్‌నగర్, గుంటూరు:9885513844, 9652161223
■ స్పాట్ జాబ్ అర్హతను బట్టి జీతం ఇవ్వబడును. ట్రైనింగ్ ఇవ్వబడును. మండలాల వారిగా ఏజంట్లు కావలెను. రెజ్యూమ్ పంపగలరు. 8143358186(W), 8888443424
■ ప్రముఖ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు బిల్లింగ్ అనుభవం కంప్యూటర్ ఆపరేటర్స్,బీ.ఫార్మాసి/ డి.ఫార్మాసిస్ట్, లేడీ నర్సింగ్ స్టాఫ్ (స్త్రీ/పురుషులు) హౌస్‌కీపింగ్ సెక్యూరిటీగార్డ్స్ కావలెను:9030213662,6302848852
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K , Ph: 9160900024/ 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (బ్లిస్టు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ ఫోన్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గుంటూరు నగరపాలక సంస్థ, గుంటూరు

ఆర్.ఓ.సి నెం. 324974/2021/జి1, **పత్రికా ప్రకటన** dt.21.11.2023

విషయము: గుంటూరు నగరపాలక సంస్థ-పట్టణ ప్రణాళిక విభాగం - రహదారి అభివృద్ధి ప్రణాళిక -ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ బాండ్ల జారీకి పరిశీలనా కమిటీ [illegible]

సూచిక: 1.ఆమోదించబడిన RDP నెం.2015/03.GNT,తేది.2015-12-03 -నందివెలుగు రోడ్డు కోసం. 2.ఆమోదించబడిన RDP నెం. 04/2021/ GNT, తేది 24/11/2021 పెదపలకలూరు రోడ్డు ఫేజ్-1 [illegible] 3.ఆమోదించబడిన RDP నెం.02/2011/ GNT, తేది.17-06-2011 [illegible]

[illegible]

SI No	Name Of The Road	Length in KM	Sanctioned RDP/MP for widening	TS Nos and Sy Nos involved	Approved vide RDP No	Resolved vide CR No
1	Nandivelugu Road	1.1	80 Feet	Ward 6, Block No. 6, 287, 288, 289, 290, 291, 292, 293, 294, 455, 477, 478, 479, 481, 482, 494, 495, 496, Ward 6, Block no. 8, 516, 550, Ward No.6,Block No.6, 502,504,WardNo.6, Block No.5, 83,84,85,86,79,78,73,66,67,59, 57,56,60, Ward No.6,Block No.5, 88,89, 103, 104,105,110,111,112,179,180,181,182,183, 184,Ward No.6, Block No.4, 540	RDP No. 03/2016/GNT, dt.03-12-2015	CR NO 1875, dt. 29/08/2019
2	Ratnagiri Colony to Municipal Limits at Pedapalakaluru Road Phase-1	0.41	80 Feet	368/A2,368/A1,368/A,574,365/A,358/2, 353/2,357,353/2C,353/2A3,352/2	RDP No. 04/2021/GNT, dt.24/11/2021	CR No. 1164 dt. 23/06/2023
3	Inner Ring Road - Phase-III	0.91		Sy. No's 237, 239, 250,251/2,259, 261, 287, 289, 308, 309,310, 311, 312, 322, 331, 330, 324, 328, 434, 435, 436, 437,438, 444, 445, 450,451, 453,461, 463, 464, 465, 466, 470,472 and 473 of Pedapalakaluru(V).	RDP No. CRDA-12026(47)/ 57/2016/GNT 13.03.2017	C. R. No. 1838 Dt. 30.11.2018
4	Kuglar Hospital Road	0.457	60 Feet	133,132,80,66,65,64,871,91, 46,394,360,356,355,327,326, 325,324,50,62,817,1025	RDP No. 02/2011/GNT, dt.17-06-2011	CR NO 1625, dt. 07/09/2016
5	AT Agraharam Main Road	1.19	80 Feet	139/2, 135/E2,135/D2, 137,105,104/1A of Nallapadu (v), TS Nos.5,10 of Ward No.17, Block No.1, TS Nos.35, 36,37, 38,48/A, 48/E, 41, 42,44 of Ward No.17,Block No.2	RDP No. 03/2021/ GNT.dt. 04-12-2021	CR NO. 687, dt. 30/11/2022
6	Providing 600 Mm Dia Pipeline From Takkellapadu to Gorantla Hill at Tarakarama Nagar	0.04	30 Feet	627,631,632	MEMO NO. 2008584/ CRDA/2023, dt.12/04/2023	MEMO NO. 2008584/ CRDA/2023, dt.12/04/2023
7	Tarakarama Nagar to NTR Manasa sarovaram Park	1.24	40 Feet	565,565-1-A,565/1,626,531, 532,533/A,522	RDP NO.01/ 2021/GNT, dt.10/08/2021	
8	JKC College Road(Maha lakshmi Bar to RTO Office)	1.1	80 Feet	70/2(P) ,70/1, 70/2 ,70/1(P), 70/1,70, 68/1 , 70(P) ,68/1, 114(P), 113(P),110/P,109/B,109/A of Koritepadu Village, 276(P),267(P), 266(P), 267(P), 265(P) of Pedapalakluru Village	RDP NO CRDA-12026 (47)55/2016, dt.21-10-2016	CR NO. 1601, dt. 02/04/2016
9	Lalpuram Road (VIP Road)	1.9	80 Feet	185/C, 187/B1,187/A1,187/B,187/A,194/1, 193/B & 194,193/B &194,193/B & 194,195/C2, 195/C,197/C,199/C,202/B1&B2,202/B2,202/B1 &B2,207/2C,209/C,384 & 210,384,210 & 384, 210 & 384, 384&210,385,387/B1 A2 of Ankireddypalem and 36/4,38/5A1,38/2,35/3,35/2 , 34/4 ,34/3 ,34/2, 27/6,27/5,27/3,27/C, 22/4A , 22/3B, 22/2A&2C,22/2A, 10/2B ,10/2, 10/2, 10/1A,2/3B,2/3,2/4,2/1,2/2,1/2 of R Agraharam	RDP No. RCNo.CRDA-120269470 /55/2016, dt.21-10-2016	CR NO. 1660, dt. 16/11/2016
10	Koritepadu Main Road	0.27	120 feet	Ward No.1,Block No. 8 (TS No. 509,515,517), Block No. 7 (TS No. 485, 483, 475, 474, 472, 461,460, 459, 458, 457, 456, 450),Block No.6 (TS No. 443, 442, 441, 433, 432, 419, 418), Block No. 5 (TS No. 300, 299, 298, 297, 292), Block No.4(TS No. 207,202,201, 200)	RDP No. 03/2016-GNT Dt. 21.10.2016	C.R. No. 1814 Dt. 18.05.2016
11	Donka Road	0.766	60 ft.	Ward No.1,Block No.6,TS No.523, Ward No.3, Block No. 3 (TS No. 170, 173), Ward No. 3, Block No. 12 (TS No. 709/1, 709/2, 709/4, 710/3, 710/4, 713/1, 714	R.D. P. No. 11/2007/GNT Dt. 20.10.2007	C.R. No. 116/327/ Dt. 28.06.2007, C.R. No. 1118 Dt. 08.10.2012 and C.R. No. 711 Dt. 30.11.2022
12	Construction of Pucca Drain from the Railway track (Mondigate drain)	0.789	13.12 ft	Sy. No. 671/B/2A, 668/B/2, 669/B/2, 665/B/2, 664/B/2, 662/B/2, 662/B/3 of Guntur Village	Govt. Memo No. 1993653/M1/ 2022 of MA&UD dt. 17.11.2023	Nil

అందువలన సూచికలో పేర్కొన్న 12ఆమోదించబడిన రహదారుల అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయము నుండి ఈ ప్రకటన జారీచేయబడిన తేదీ నుండి 15 రోజులలోపు తమ అభ్యంతరాలు/సూచనలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు పైన పేర్కొన్న రహదారి అభివృద్ధి ప్రణాళిక ప్రకారం TDR బాండ్ల జారీ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయబడుతుంది.

సం/- కమీషనరు, గుంటూరు నగరపాలక సంస్థ.